“ఫ్రెండికి ఈ క్రోటన్ మీద ఎప్పటినుంచో కళ్ళు ... ఇప్పటికి ఇది తీసుకోండి. మంగళవారం నాటికి ఒకటి కాదు ఇవ్వగలను మీరు వస్తే” అని క్లాస్‌మేట్‌ని పంపించి లోపలికి వస్తోంది సుజాత.

“వాడిని అరగంట కూర్చోపెట్టి మాట్లాడకపోతే, నోట్సు దగ్గర లేదని పంపించెయ్యకూడదు?” అన్నాడు అన్న శివరామరావ్ ముఖం చిట్లిస్తూ.

“కాదన్నయ్యా! పాపం ప్రకాశరావ్‌కి టైఫాయిడ్ వచ్చి రెండు నెలలు కాలేజీ మానేశాడు. నా నోట్సు బాగుంటుందని అడిగాడు. ఏదో సాయం చేసిన ట్లవుతుందని ఇచ్చాను. తప్పేముంది!” అని చిన్నబుచ్చుకుంది.

“ఎంతవరకు దగ్గరా లేదా ఆ నోట్సు. నీ దగ్గరికే రావాలా? సందు దొరికితే మాట్లాడటానికి చూస్తారు. కోతికి కొబ్బరికాయ దొరికినట్లు. పోనీ ఇచ్చి పంపక వాడిని కూర్చోపెట్టి అరగంట విశదీకరించటం” అంటూ లోపలికి వెళ్ళాడు.

గదిలో మంచంమీద కూర్చుని అరుంధతి అన్నా చెల్లెళ్ళ సంభాషణ వింటోంది. “పాపం! సుజాత ఎందుకట్లా అంటారు. ఆ అమ్మాయి మనసు నొచ్చుకోదూ! నోట్సు ఇచ్చినంతమాత్రాన ఏదో మునిగిపోయినట్లు మాట్లాడుతారు.” అంది అతడు లోపలికి వచ్చాక.

“ఓహో వెనకవేసుకు వస్తున్నావ్. ఇవేళ నోట్సు అంటాడు. రేపు స్నేహ మంటారు. నీకేం తెలుసు. వయసులో ఉన్నప్పుడు ఆడపిల్లలు వారికి దూరంగా వుండాలి. తరువాత ఏమనుకుని లాభంలేదు.”

“అంత చాదస్తంగా మాట్లాడతా రేమండీ! ఇప్పుడు కాలం మారిపోయింది కదా. విశాల భావాలు కలిగి వుండాలి. పాపం! ఆ అబ్బాయికి నోట్సు అవసరం అయితే ఇచ్చింది. అంతకంటె సుజాతకి ఏ భావమూ లేదు. అసహజమైన సామభూతికి మీరు అపార్థాలు కల్పిస్తే ఎట్లా?”

“నీకు తెలీదు అరూ. ఇంకో క్లాస్‌మేట్ దగ్గరా లేదూ! పోనీ మనకు తెలిసిన వాడయినా ఫరవాలేదు. ఒక ఆడపిల్లతో స్నేహం వుందంటే, ఆ క్లాసులో వాడి గురించి చెప్పుకుంటారు. వాడొక హీరో అయి కూర్చుంటాడు. ఎటొచ్చీ ఆడపిల్లలకే నష్టం. ఇవన్నీ కేవలం షో కోసం కాని నిజంగా వాడికి అవసరం వుండి కాదు. అందుకే అలాసు ఇవ్వవద్దంటాను.”

“మనసులో స్వచ్ఛంగావున్న స్నేహానికేముందండీ. అందులో స్త్రీ ఒకరాదా పురుషునితో ... సంఘంలో చూడబడుతున్న కాలంకదా యిది.”

ఆరోజు తలనొప్పిగా వుంది. “నీ తియ్యటి గొంతుతో రెండు అష్టపదులు పాడు తల్లీ రాధ తలనొప్పి తగ్గిపోతుంది” అన్నాడాయన. వెన్నెల పడుతున్న ఆ వరాండాలో కూర్చుని రాధ అతి మధురంగా పాడింది. అదే మొదటిసారి రాధ పాటవినటం. సంగీతం నేర్చుకోలేదు కానీ ఆ కంఠంలో ఎంత శిక్షణవుంది. “చాలా బాగా పాడావు అనూ రాధా” అన్నాను ఏదో అనిర్వచనీయమైన ఆనందంతో.

“అట్లాగా” అన్నాడు వెక్కిరింతగా. “సరే, భోజనానికి పదండి.” అంది అరుంధతి. అరుంధతి కిదే మొదటిసారి అత్తవారింటికి రావటం. అందుచేత క్రొత్త. భర్తతో ఏకాంతంగా ఉన్నప్పుడు మాత్రమే చనువుగా మాట్లాడుతుంది. అతనూ చాలా సరదా అయినవాడు.

“నేను చదువుకునే రోజుల్లో అట్లాగే అందరితో స్నేహంగా ఉండేదాన్ని” అంది నవ్వుతూ. భుజంమీద తువ్వాలు వేసుకుని.

“నీ తెలివికి చాలా సంతోషం కానీ కథ అల్లకు. అట్లాగయితే మీ యింటికి పంపించేస్తాను. ఆ పిచ్చి వేషాలు నాకు పనికిరావు.” అన్నాడు. అరుంధతి నవ్వుకుంది. “కాలం మారుతోంది కాని, ఇంకా భావాలు మారటం లేదు. ఏ అవినీతి భావాలు లేకుండా, స్త్రీ

“అరవింద”

పురుషులు కలిసి మసలలేరా? వాళ్ళతో లేకపోయినా చూసేవా ళ్లెందుకట్లా భ్రాంతి కలిగించుకుంటారో! చెల్లెళ్ళి చదివిస్తున్నారు. కాస్త చదువుకున్నదానిని చేసుకున్నారు. ఒక స్టూడెంటుతో మాట్లాడేటప్పటికి ఏవో అర్థాలు తియ్యటం!” అనుకుంది.

శివరామరావ్ భోజనంచేసి వచ్చి పడుకున్నాడు. అరుంధతి తమలపాకులకు ... 

“నువ్వు చాలా మంచిదానివి అరూ!” ... సీరియస్‌గా.

అరుంధతి మాట్లాడలేదు. “నువ్వు చాలా విశాల హృదయం కలదానివి. ఈ కొద్ది కాలంలోనే నేను గ్రహించ గలిగాను. చదువుకున్నా గర్వం లేదు. అత్తవారింట్లో అందరిపైనా అనురాగం కుదుర్చుకున్నావ్.” అరుంధతి చిరునవ్వు ముఖంమీదికి వస్తుంటే అంది: “అంత పొగడకూడదు.”

“పొగడటం కాదు అరూ! పెండ్లి కాకముందు మన మెవరమో, ఒకరి కొకరికి సంబంధంలేదు. కాని యిప్పుడు ఒకరి కష్టసుఖాలు మరొకరివి. భార్యా భర్తలమయ్యాక ఒకరినొకరు అర్థం చేసుకుం టేనేకాని శాంతి ఉండదు. అర్థం చేసుకోటానికి ఎంతో విశాల హృదయం ఉండాలి. ఒక విషయం నీతో చెప్పుదామనుకోలేదు మొదట, నువ్వు బాధపడతావని. కాని నీ విశాల హృదయం తెలుసుకున్నాక నీవు అర్థంచేసుకోగలవని, నీకు చెప్తే నా మనసు శాంతి పొందుతుందని అనిపించింది.” అని అరుంధతివైపు తిరిగి “చెప్పమంటావా? నేను పవిత్రుడినే అరూ, కాని నేను చదువుకునే రోజుల్లో జరిగిన కొన్ని సంఘటనలు అప్పుడప్పుడు గుర్తువచ్చి నీదగ్గర ఏదో దాచినట్లు బాధగా వుంటుంది.”

“చెప్పండి. నేనూ వీలయినంతవరకూ అర్థంచేసుకోవడానికే ప్రయత్నిస్తాను. ఇద్దరం ఒకరి నొకరు అర్థం చేసుకోవాలనే నా కోరిక కూడాను.”

“నేను బి. ఎ. లో ఉండగా అనూరాధ నా క్లాస్‌మేట్.”

“కథ అమ్మాయితోనే ప్రారంభించారే?”

“అమ్మాయితోనే మరి, విను”

అనూరాధ చాలాఅందమైనది, తెలివైనది. ఇద్దరికీ ప్రతి సబ్జక్టులో పోటీ. ఫస్టు, సెకండు మార్కులు మా ఇద్దరిలోనే. అనూరాధతో నేనే కావాలని పరిచయం చేసుకున్నాను. నా ఇంటికి రమ్మంది ఒక రోజు. రాధ తండ్రి రిటైర్డ్ గవర్నమెంటుఉద్యోగి. పెన్షనే వాళ్ళ కుటుంబానికి ఆధారం. తల్లి తండ్రి చాలా మర్యాదచేశారు. పెళ్లిళ్లయిన అక్కలు కాక, అనూరాధకి ఒక తమ్ముడు, ఒక చెల్లెలు.

“నువ్వు చాలా తెలివైనవాడివట. రాధ అస్తమానం నీ సంగతులే చెప్తుంది. బి. ఎ. పూర్తిచేశాక యం. ఎ. చదువుతావుటే. మా రాధని ట్రెయినింగ్‌కి పంపిస్తాను. అది బి. టి. ఇష్టం లేదంటుంది కాని యమ్. ఎ. ఎక్కడ చెప్పించగలము బాబూ!” అని ఏమో చాలా

మాట్లాడారు రాధ తండ్రి. అనూరాధ స్కాలర్ షిప్‌తో చదువుకొంటోంది. వాళ్లింటికి తరచూ వెళ్ళేవాడిని. నేనేకాక మరి ఇద్దరు మా క్లాస్‌మేట్స్ కూడా వస్తుండేవారు. అందరినీ ఆయన అట్లాగే గౌరవించేవారు. నాకు వెళ్లకపోతే తోచేది కాదు. ఆ రోజు తలనొప్పిగా వుంది. "నీ తియ్యటి గొంతుతో రెండు అష్టపదులు పాడు తల్లీ, రావ్ తలనొప్పి తగ్గిపోతుంది" అన్నాడాయన. వెన్నెల పడుతున్న ఆ వరండాలో కూర్చుని రాధ అతి మధురంగా పాడింది. అదే మొదటిసారి రాధ పాట వినటం. సంగీతం నేర్చుకో లేదు కాని ఆ కంఠంలో ఎంత తీక్షణ వుంది! "చాలా బాగా పాడావు అనూరాధా" అన్నాను ఏదో చెప్పలేని అవ్యక్తతతో. తల్లి వంట చేసుకుంటోంది. తండ్రి గాలిలో తిరగటానికి వెళ్ళాడు. అనూరాధ ఆకాశం లోకి చూస్తూ "మా నాన్న నన్ను ఎవరైనా కట్నం లేకుండా పెళ్లి చేసుకుంటారేమోనని ఆశ పెట్టుకున్నారు. అందుకే ఆయనకీ తొందరలేదు" అని నా వైపు చూసి నవ్వింది. అంతలోనే ఆమె ముఖం మ్లానమయింది. "నీ అందం తెలివి కళాపిపాస నన్ను ముగ్ధుడిని చేశాయి. నన్ను వివాహం చేసుకోటానికి అంగీకరిస్తే నా జన్మ తరిస్తుంది" అని చెప్పలేక పోయాను. "వెళ్లివస్తానని" వచ్చేశాను.

అమ్మతో చెప్పాను అనూరాధ సంగతి. వాళ్లు మాకు దూరపు బంధువులే. నాన్నగారు కట్నానికి వెరమాడరు కాని, కొంచెం కలవారి పిల్లను చేసుకుందామని వుద్దేశం. నాన్నకి ఈ సంబంధం ఇష్టంలేదు. వాళ్ల నాన్న పుస్తకాలు వ్రాసి బ్రతుకుతాడని, రాధ స్కాలర్‌షిప్ మీద చదువుతోందని. నేను చాలా నిరాశ చెందాను కాని అనూరాధని మరిచిపోలేదు. వాళ్లింటికి వెడుతూనే వుండేవాడిని. బి. ఎ. లో ఇద్దరికీ సెకండ్ క్లాస్ వచ్చింది.

నేను ఎం. ఏ. చదవటానికి విశాఖపట్నం వెడుతూ వాళ్లింటికి వెళ్లాను. ఆ రోజు అనూరాధ తలంటి పోసుకుంది కాబోలు జడ వదులుగా అల్లుకుంది. జడలో మల్లెచెండు వుంది. తెల్లటి చీర ధరించింది.

"మంచి సమయానికి వచ్చావ్, రావ్" అని ఉప్మా, హోటల్ కాజా తెచ్చిపెట్టింది. "ఇవేళ నా పుట్టిన రోజు" అంది. "నాకు తెలియదే. మరి క్రిందటి ఏడు చేసుకోలేదేమి?" అన్నాను. నవ్వింది. "టైమ్స్ గడిచాయి. ఇక ఇది క్రొత్త జన్మన్నమాట. అందుకని ఇకమీదట పుట్టిన రోజులు చేసుకుందా మనుకున్నా" అంది. కొంతసేపు ఆగి తనే 'నాకు కలెక్టరేట్‌లో క్లెరికల్ పోస్టు వచ్చింది. అక్కడ పని చెయ్యదలుచుకున్నాను" అంది. "మీ నాన్నకి ఇష్టమేనా నువ్వు వుద్యోగం చెయ్యటం?"

"నీకు తెలుసు రావ్ మా ఇంటి పరిస్థితులు. నేను స్కాలర్‌షిప్ వుండటంవలన ఎట్లాగో బి. ఎ. చదవగలిగాను. ఇన్నాళ్ళు మా నాన్న ఎట్లాగో ఒకలాగ పెళ్లి చేద్దామనుకున్నాడు కాని, ఇప్పుడు మా పరిస్థితులు ఇంకా తగ్గిపోయాయి. పుస్తకాలు అంతగా అమ్ముడుపోవటం లేదు. తమ్ముడు కాలేజీలో చేరాడు. నేను వుద్యోగం చెయ్యక తప్పదు. నన్నెవరైనా వూరికే అడిగినా ఇప్పుడు నాన్న ఇవ్వడు నన్ను" అని నవ్వింది. నేను అనూరాధతో చాలా మాట్లాడాలనుకుని వచ్చి కూడా ఏమీ చెప్పలేకపోయాను.

"నేను వాల్తేరు వెడుతున్నాను రేపు బయలుదేరి" అన్నాను.

"బాగా చదువుకోండి ఇప్పటిలాగే. చక్కటి అమ్మాయిని పెళ్లి చేసుకోండి" అంది దీవిస్తున్నట్లు. "నిన్ను మాత్రం మరువలేను అనూరాధా" అన్నాను. అనూరాధ మళ్లీ నవ్వింది. "అయితే మరిచిపోకండి" అంది.

* * *

ఎమ్. ఎ. పూర్తిచేసి ఇక్కడ లెక్చరర్‌గా చేరాను. ఆ రోజు పోస్టులో ఒక పుస్తకం వచ్చింది. అది అనూరాధ దగ్గరనుంచి నా పుట్టినరోజు బహుమతి. చాలా రోజుల తరువాత వాళ్లింటికి వెళ్లాను. "ఎన్నాళ్ల నుంచో చెప్పాలనుకున్న సంగతి ఇవేళ నీతో చెప్తున్నాను అనూరాధా" అన్నాను. అనూరాధ కొంచెంసేపు నా ముఖంలోకి చూసింది. "మీరు చెప్పదలచిన విషయం మేదో నాకు తెలిసింది" అంది. నేను మాట్లాడలేక పోయాను.

"రావ్ నేను వుద్యోగం మానను. మానితే మా కుటుంబం గడవటం చాలా కష్టమవుతుంది" అంది. నాలో ఏదో బాధ బయలుదేరింది. ఎన్నాళ్లని ఎదురు చూడను! నేను స్వతంత్రుడనయ్యాక నాన్నకి ఇష్టం లేకపోయినా చేసుకుందామనుకున్నాను. నా బాధని ఎట్లా చెప్పటం? "ఏమాలోచిస్తున్నారు?" అంది.

"నేను ఎట్లా మరిచిపోను అనూరాధా" అన్నాను చివరికి.

"అది జాతకప్రభావమేమో కొందరి జీవితాలు అంతేనవు. మన ఇద్దరి జీవితాలు ఇట్లా విడిగా సాగటమే విధి నిర్దేశమేమో! నువ్వు వివాహంచేసుకో రావ్. కాని, నువ్వు మాత్రం నాయెడల ఈ స్నేహభావం కలిగి వుంటే నేను చాలా ధన్యురాలిననుకుంటాను. అంతకంటె నే నేమీ కోరను" అంది.

తరువాత కూడా నేను వాళ్ల ఇంటికి వెడుతూనే వున్నాను. పెళ్లయ్యాక రెండు నెలలయింది వెళ్లలేదు. క్లబ్‌లో మాత్రం అప్పుడప్పుడు కలుసుకుంటు న్నాము. అనూరాధ చాలా బాగా ఆడుతుంది టెబిల్ టెన్నిసూను. ఎల్లుండి నా పుట్టిన రోజు రమ్మంది. అనూరాధ ఫోటో నా ఆల్బమ్‌లో వుంది, చూద్దువుగాని. ఆ అల్మైరా తెరు" అన్నాడు.

కలలో మేల్కొన్నదానిలా అరుంధతి లేచి వెళ్లి ఆల్బమ్ తెచ్చి ఇచ్చింది. అతడు ఒక్కొక్క పేజీ తిప్పుతూ.

"ఈ ఫోటో బి. ఎ. లో వుండగా తీసినది. మూడేళ్లయింది. నువ్వు నన్ను ఎట్లా అర్థం చేసుకుంటావో మరి. నేను కపటంలేనివాడిని. నీతో చెప్పే దాక నా మనసులో ఏదో భారంగా వుంది. ఇప్పుడు నా మనసు హాయిగా వుంది అరూ" అన్నాడు.

ఆ ఫోటోలో యువతి చాలా అందమయినది. వెడల్పయిన నుదురు, దట్టమైన కనుబొమలు, పొడవైన ముక్కు, ఆకర్షణంతమైన చిరునవ్వు అందగత్తె అని చాటుతున్నాయి. "అనూరాధ అంటే ఇప్పుడు నాకు ఇదివరకు గల ఆకర్షణలేదు కాని ఏమిటో అప్యాయంగా, జాలిగా వుంటుంది. తనూ అంతే. నన్ను సోదరుడిలా, అంతకంటే ఎక్కువగా భావిస్తానని అంటుంది. ఈ స్నేహానికి నువ్వేమీ అనుకోకు. అర్థం చేసుకోగలవుకదూ అరూ. రాధ మీద నువ్వుకూడా జాలిపడతావుకదూ" అన్నాడు. అరుంధతి అర్థంలేని దృక్కులతో శూన్యంలోకి చూస్తోంది. "మామగారికి పాలు ఇచ్చి వస్తానుండండి" అని లోపలికి వెళ్లి పోయింది.

* * *

అనూరాధను గురించి సుజాతను అడుగుదా మను కుంది అరుంధతి. కాని అభిమానం అడ్డువచ్చి వూరు కుంది.

డ్రెస్ అయి, అద్దం ఎదుట క్రాఫ్ సవరించు కుంటూ "నేను అట్లా వెళ్లి వస్తాను" అని దగ్గరగా వచ్చి "నేను వెళ్లకపోతే అనూరాధ బాధపడుతుందని, అపార్థం చేసుకుంటుందని నా భయం అరూ. పాపం, ప్రతిసారి నా పుట్టినరోజుకి ఏదో ఒక బహుమతి ఇస్తూనే వుంటుంది. ఎదురుచూస్తూ వుంటుంది" అని వెళ్లిపోయాడు.

చాలాసేపు అరుంధతి ప్రక్కమీద పడుకుని దొర్లింది. "సినిమాకు వెడదాం రా వదినా" అంది సుజాత వచ్చి. తలనొప్పిగా వుందని పంపించివేసింది. భర్త ఎప్పుడు వస్తాడా అని ఎదురు చూస్తోంది నిజానికి. ఒక గంటలో తిరిగి వచ్చాడతను. చేతిలో సిల్కు రిబ్బను కట్టిన పుల్లిహారం కాగితంలో పుస్తకం వుంది. అది అనూరాధ బహుమతి. దాన్ని అరుంధతి చేతిలో పెట్టి కుర్చీలో కూర్చున్నాడు బూట్లు విప్పుకోడానికి శివరామరావ్.

అరుంధతి మెల్లగా మడిచిపెట్టి పుస్తకం తెరిచింది. ముత్యాలవంటి అక్షరాలతో "రావ్‌కి అనేక శుభాకాంక్షలతో అనూరాధ" అని వుంది.

ఆ సాయంత్రం అతను రాకెట్ తీసుకుని క్లబ్‌కు వెడుతుంటే అడగాలనిపించింది "అనూరాధకూడా ఆడటానికి వస్తుందా?" అని. కాని వూరుకుంది. రాత్రి ఎనిమిది గంటలకి తిరిగివచ్చా డతను, అతి వుత్సాహంతో. ఆలోచనలతో అరుంధతి ముఖం వాడి వుంది.

"అనూరాధ ఎంత బాగా ఆడుతుంది! ఈసారి మిక్స్‌డ్ డబుల్స్‌లో తప్పక గెలుస్తాము. నిన్ను చూడాలని, స్నేహం చేసుకోవాలని వుందట. రేపు వాళ్లింటికి వెడదామా?" అన్నాడు. అంతలో తల్లి వచ్చి "రేపు సీత వస్తోందిరా శివరావ్. పాపం! పెళ్లికి రాలేక పోయింది. అరుంధతిని చూడాలని చాలా ఉబలాట పడుతోంది. మరిచిపోకుండా స్టేషన్‌కి వెళ్ళాలి సుమా" అంది. అరుంధతి కళ్లలో తిరిగిన నీటిని ఇద్దరూ గమనించనే లేదు.

(మిగతా 60 వ పేజీలో)

(శ్రీ మ సీరీ తరువాయి)

ఆ రాత్రి అరుంధతి పెట్టె సర్దుకుంటోంది. "నాకు కొన్ని రోజులు మా అమ్మదగ్గర వుండాలని వుంది. రేపు మెయిల్‌కి వెడతాను" అంది. శివరావ్ ఏదో వ్రాసుకుంటున్నవాడు చటుక్కున తల ఎత్తి "అదేమిటి అరూ!" అన్నాడు. "నాకు అమ్మదగ్గ రకు వెళ్ళాలని వుంది."

"దేనికనే అడుగుతున్నాను. ఎల్లి నెల రోజులే కదూ అయింది. రేపు మా సీత కూడా నిన్ను చూడ టానికి వస్తోంది. అదీకాక అనూరాధతో నిన్ను తీసుకువస్తానని చెప్పాను." అరుంధతి ముఖం ఎర్ర బడింది. కొంచెం కటువుగా "నే వెడు వస్తానని మాటివ్వలేదుగా మీకు" అంది. అప్పుడు మాత్రమే గ్రహించినట్లు శివరావ్ దగ్గరకు వెళ్ళి "ఏమిటి నామీద కోపం వచ్చిందా? నిన్ను బాధ పెట్టానా, ఆ తప్పేమిటి?" అన్నాడు ఆమెగడ్డం పట్టుకుని.

అరుంధతి కొంచెం ఎటంగా జరిగింది. "ఎవరైనా ప్రేమించి తిరిగి అంతగా ప్రేమించబడాలని కోరు కుంటారు. ఇప్పుడు నేను మరొకరి వ్యక్తి నన్నమాట కదూ! ఒక సంగతి చెప్తున్నాను. ఒకరి దానికి అడ్డు వచ్చినదానిని కానటం, తప్పనిసరి అన్నట్లు మీ ప్రేమను పొందటం నేను సహించలేను. అంతే నా కెవరిమీద ఈర్ష్య మాత్రం లేదు" అంది.

"అదేమిటి అరూ, నువ్వు అర్థం చేసుకుంటూ వనుకున్నాను. నన్ను వదిలిపెట్టి పోతాంటే ఎట్లా చెప్పు. నీకు చెప్పాను కదా అనూరాధతో కేవలం స్నేహ మని. అదయినా అనంటే నాకు ఏదో బాధగా."

"దాతో ఇంకేమీ చెప్పవద్దు."

"అయితే నువ్వు వెళ్లటం దేనికి? అనూరాధతో నేను స్నేహంగా వున్నంతమాత్రాన నువ్వు మనసు పాడుచేసుకుంటే ఎట్లా? నిజంగా చెప్పు, నామీద కోపం వచ్చిందికదూ! నేను నిజంగా తెలివితక్కువ వాడిని. ఎంత విశాల హృదయమైనా ఇది సహించటం కష్టమన్నమాట. "పోనీ నేనింక అనూరాధతో ఎటు వంటి సంబంధం వుంచుకోను సరేనా?" అరుంధతి ముఖం చిట్లించుకోవడం చూసి "సరే, ఎప్పుడు తిరిగివస్తావ్? చెప్పు అరూ?" అన్నాడు. అరుంధతి ముఖం వేరొకవైపుకు తిప్పుకుని అంది: "ఆ అమ్మా యికి పెళ్లి అయిన తరువాత."

* * *

మరునాడు ప్రొద్దున్న "అదేమిటి వదినా, సీత వదిన వస్తోంది. నువ్వు వెళ్లటానికి వీలులేదు" అంది సుజాత. "పోనీ మీ అమ్మని చూడాలనివుంటే రెండు రోజులు పోయాక వెడుదువుగాని" అంది అత్తగారు. అరుంధతి "పోనీ ఇవేళ రాత్రి వెడతా" నంది. ఎవరూ మాట్లాడలేదు. "టైమయింది నేను స్టేషన్‌కి వెడుతున్నా" నని శివరావ్ వెళ్ళిపోయాడు.

"సీత వదిన బలే సరదామనిషి వదినా. పెళ్ళి కట్టి వెళ్ళిపోయింది. ఎప్పుడొచ్చినా చాలా ఇష్టపడ తుంది. నాకు పెద్దది చేస్తోంది. అన్నయ్యతో ఇంటర్ చదివింది ఇక్కడే. ఇద్దరికీ చాలా స్నేహం. అన్నయ్య కంటె ఒక ఏడాది పెద్దది" అని కబుర్లు చెప్తోంది సుజాత. అరుంధతి చెవుల కవేమీ వినిపించటంలేదు.

గుమ్మంలో జట్కా ఆగింది. శివరావ్‌తో పాతికేళ్ల యువతి లోపలికి వచ్చింది. ఆమెను ఎక్కడో చూసిన ట్లనిపించింది అరుంధతికి. ఒకరి నొకరు చూసుకు న్నారు. సీత అనూరాధలా తోచింది అరుంధతికి. అనుమానంగా భర్త ముఖంలోకి చూసింది.

"ఎట్లా వుంది మా శ్రీమతి?"

"అడిగినమాట తప్పలేదు. కీడెంచి మేలెంచి అంది గట్టిగా చేసుకున్నావు."

"నువ్వు ఇంకా ఇంటికి రాలేదు. మరచిపోలేదు. కాబోలు!"

ఎ.గాడిన వ్యక్తిగా నిలబడితే మా సంబంధం నీకు దుర్మార్గ్యంగా, అపార్థంగా వుంది. అవునా?"

"కాని అనూరాధమీద మీకు ప్రేమ వున్నదికదా?"

"ఆ రకపు ప్రేమ, ఆకర్షణ ఇప్పుడు లేదని చెప్పుకుంటా, నమ్మలేవూ?"

"ఇక నన్నేమీ ప్రశ్నించకండి. ఇతరుల అనుమా నానికి తావివ్వం కాకుండా ప్రవర్తించాలని నేనూ అంగీకరిస్తాను కాని, అనూరాధమీద నాకు అసూయ కాని అనుమానం కాని లేదు. తనంతట నన్ను బాధ కలత పెట్టింది, పాపం."

"ఇప్పుడట్లాగే అంటావులే. ఎక్కడనుంచి వచ్చిం దా బాధ."

"అది కాదు. ఎవరినైనా వారిని అనుమానించను

# అరుంధతి అలుక

"నువ్వేం తక్కువ వాడివా మరచిపోటానికి" అని సీత సుజాత వెనకాల స్నానాలగదిలోకి వెళ్లింది.

అరుంధతి భర్త వెనకాల గదిలోకి వెళ్ళింది. ఆమె ముఖంలో కోపం, తృప్తి, అలుక పెనగులాడుతున్నాయి. "అనూరాధ ఇంటికి వెడదాం పదండి" అంది. శివ రావ్ నవ్వుతూ "అనూరాధ నీ కెట్లా తెలుసు అన్నాడు." "ఆ ఫోటో మీ సీతదేనా?" "అవును" "మరి ఆ బహుమతి పుస్తకాలన్నీ?"

"మా రాధాపతి లేడూ వాడికి నా ముద్దు పేరు అనూరాధ. అవును కానీ నీకు అనూరాధమీద అంత కోపం ఎందుకు?" అరుంధతి సమాధానం వెతుక్కుం టోంది.

"అనూరాధకీ నాకు మధ్య వున్నది స్నేహమేనని తెలుసుకదా, ఆ అమ్మాయిమీద అంత అసూయ దేనికి? నా మనసులో అవినీతిభావం లేదు కదా, ఎందుకు సహించలేకపోయావ్ నా స్నేహాన్ని? నేను స్నేహాన్ని అపార్థం చేసుకునేదానిని కాదు. కాని ఒక్కొక్కప్పుడు ప్రేమించని అనూరాధని."

"ఆ ఒక్క పొరపాటే ... నన్ను వదులుకున్నదానివి, విశాలహృదయం కలదానివి కనుక. కాని లోకమంతా అటువంటిదికాదుకదా! అది నీ అంత తొందరగా చెప్పదు. మన సంఘంలో స్వతంత్రం కనుక కొన్ని పరిమాద్దులు మీరకుండా మన నడవడిల కనుగుణ్యంగా ప్రవర్తించుకున్నట్లైతే" అరుంధతి అర్థ అంగీకారంతెలుపుతూవాదగాచూసి 'జాతకలేగా' అంది.

"కాదు స్నేకలాతికలేగా" అంటుంటే వాకిలో వున్నవి విని ఇద్దరూ వెళ్ళారు అప్పుడే వచ్చిన తన క్లాస్‌మేట్‌కి నోట్స్ ఇచ్చి వస్తోంది సుజాత. శివరావ్ అరుంధతి వైపు చూశాడు. అప్పుడే అరుంధతి అతని వైపు చూసింది. ఇద్దరికీ ఒక్కసారిగా నవ్వు వచ్చింది. అన్నా వదినల చిరునవ్వులు అర్థంకాక తెల్లబోయింది సుజాత.

